# ప్రేమలోని కాఠిన్యము

కనకదండి గోపాలకృష్ణశాస్త్రి గారు

మధుకి ఆరోఏడు. సీతకి ఏడోఏడు. ఎంతోస్నేహంగా ఉండేవారు. చిన్న గౌనులు తొడుక్కొని కలిసి ఆడుకుంటూ వాళ్ళతల్లులకెంతో సంతోషంకలిగించేవారు.

ఓరోజున మధు చేగోణీలు, సీత మిఠాయిఉండలు తెచ్చేరు. అరుగుమీద బువ్వాలాటకి లక్కపిడతలు తెచ్చి వంటలుప్రారంభించారు ఇద్దరూను.

వంటచేసేటప్పుడు మధు కొంచెంమిఠాయి ఎక్కువతినేది. సీత చూడలేదు.

ఓమాటు చూచింది సీత. కోపంవొచ్చి "నాకుమిఠాయీవొద్దు ఏమీవొద్దు అంతానువ్వేతినవే. నేవెళ్ళిపోతానులేవే" అంది.

"ఇంకతిననులేవే. సరదాగా ఆడుకుందాము. వెళ్ళిపోకే, రేపునేనెక్కువ తీసుకువొస్తానే" అని బ్రతిమాలింది సీతని ఎంతో మధు.

"నాకేమీవొద్దులే" అని వెళ్ళిపోబోతోంది సీత.

"ఇదంతానువ్వేతినవే. నేతిననేఇంక. వెళ్ళిపోకే ఆడుకుందాము." అంది మళ్ళీమధు.

సీతముందుకివెళ్ళింది. మధు సీతచెయ్యి గట్టిగాపట్టుకుని "వెళ్ళకే ఆడుకుందాము" అంది. సీత వొదిలించుకొనివెళ్ళింది. మధు "వెళ్ళిపోకే ఆడుకుందాము" అని ముందరజుట్టుపట్టుకుని ముందుకులాగి కూర్చోపెట్టింది.

సీత గొల్లునఏడ్చింది. "ఎందుకే ఏడవటం? ఏంచేశానే ఆడుకుందాం వెళ్ళకే" అందిమధు. సీతగొల్లున కన్నీళ్ళకారుస్తూఏడ్చింది. మధుకికూడా ఏడుపువచ్చింది. కన్నీళ్ళుకారుస్తూ "ఆడుకుందాము ఏడవకే" అంది.

ఇదంతా కిటికీలోంచిచూస్తూన్న సీతతల్లి వాళ్ళదగ్గరకువచ్చింది. ఇద్దరూ అశ్రులురాలుస్తూ అలాగేఉన్నారు. ఇద్దరినీదగ్గరకుతీసి ముద్దాడి "కొట్టుకోకుండాఆడుకోండి మరి" అంది.

"ఆడుకొందామంటే రావడంలేదు చూచావా?" అందిమధు. సీతతల్లి మిఠాయిఇద్దరికీపెట్టి ఆడుకోండివెళ్ళిఅంది. ఇద్దరూ నవ్వుతూ ఆడుకోడానికి వెళ్ళిపోయారు.